01ATP04_01ATP04.qxd 04-01-2023 PM 10:48 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 05 జనవరి 2023 పేజీలు : 04

బాబు అంటే ఎందుకు అంత భయం

- ప్రజా సమస్యలపై పోరాడే హక్కు కూడా లేదా..?
- ప్రజల సమస్యలపై గళం విప్పితే 30 యాక్టు అమలు చేస్తారా..?
- ప్రజల గొంతు నొక్కేప్రయత్నం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం
- స్వాతంత్ర్యం వచ్చిందనే భ్రమలోనే ఉన్నామా..?
- వైసీపీ ఎమ్మెల్యే ఆనం మీ గురించి చెప్పనది నిజమే..
- టిడిపి నేత పిజెఆర్

మాట్లాడుతున్న టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజా సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఆయన కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వంలో ఇసుక మాఫియా ల్యాండ్ మాఫియా లిక్కర్ మాఫియా ఎక్కువగా ఉండటంతో పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఏర్పాటు చేసిన సభలకు ప్రజలు జనసంద్రంలా మారి ఇసుకేస్తే రాలనంత జనం వస్తుంటే ఇది ఓర్వలేక జగన్‌రెడ్డి ధర్నాలు, సభలు చేపట్టకూడదని పోలీసులని అడ్డం పెట్టుకుని 30 యాక్టు అమలు చేస్తూప్రజా సమస్యలపై గలము విప్పకూడదని వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక వైఫల్యాలు ఎండగట్టకూడదని ఉద్దేశ్యంతోనే 30 పోలీసు యాక్టును జగన్‌రెడ్డి అమలు చేశారన్నారు. జీవో నెంబర్1 తెరపైకి తీసుకురావడం, బ్రిటీషర్స్ పాలనకు పరాకాష్ట అన్నారు. చంద్రబాబునాయుడు విజయానికి ఇదే తొలిమెట్టు అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే హక్కు ప్రతి పౌరునికి ఉందన్నారు. అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరన్నారు. వైసీపీ ఎమ్మెల్యే ఆనంద మీ గురించి నిజమే చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు అయినా ఎక్కడా అభివృద్ధి చేసింది లేదని, కనీసం ఒక సీసి రోడ్డు కూడా వేయలేని స్థితిలో ఉన్నామని వైసిపి ఎమ్మెల్యే ఆనం నిర్ధారించారు. ఇంకా చాలా మంది మీ ఎమ్మెల్యేలు మీ పాలన మీద విరక్తి చెంది ఉన్నారు. ఒక్కొక్కరుగా అందరూ తొందరలోనే బయటకు వస్తారు. ప్రజలకే కాదు వైసీపీ ఎమ్మెల్యేలకు కూడా ఈ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధికి అడ్డంకి అని అర్థం అయింది. తొందర్లో వైసీపీ పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

చీకలగుర్కిలో ఓట్ల తొలగింపుపై
ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ విచారణ

-జిల్లా కేంద్రంలో కలెక్టర్, పిర్యాదుదారు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో సమావేశం
-ఉరవకొండలో ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓ, ఆర్డీఓతో సమావేశమై సదీర్ఘ విచారణ
-నేడు, రేపు కూడా ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్‌కుమార్ విచారణ?

ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్ కుమార్, అధికారులను ప్రశ్నిస్తున్న దృశ్యం, ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 4 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామంలో ఓట్ల తొలగింపుపై ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా (కేంద్ర ఎన్నికల సంఘం) ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్ కుమార్ బుధవారం విచారణ జరిపారు. గ్రామంలో నిబంధనలు పాటించకుండా 47, 48 పోలింగ్ బూతుల పరిధిలో పదుల సంఖ్యలో ఓట్లను తొలగించి పెళ్లిళ్లు చేసుకొని వెళ్లిపోయిన, ఊళ్లోలేనివారి ఓట్లను అలాగే ఉంచారని సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేయడంతో ఈసీఐ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని విచారణ అధికారిగా ప్రిన్సిపల్ సెక్రెటరీను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉదయం బెంగళూరు నుండి జిల్లా కేంద్రం అనంతపురంకు చేరుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్ కుమార్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, ఓట్ల తొలగింపుపై పిర్యాదు చేసిన ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్, నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి భాస్కర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి భాస్కర్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 6,000 ఓట్లను తొలగించారని విచారణ జరిపించాలని తొలగించిన ఓటర్ల వివరాలతో కూడిన జాబితాను ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీకు అందజేశారు. అనంతరం మధ్యాన్నం ఉరవకొండకు చేరుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఈఆర్‌ఓ, జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర, విడపనకల్లు తహశీల్దార్ బ్రహ్మయ్య, పూర్వపు తహశీల్దార్ రజాక్‌వలి సిబ్బందితో సమావేశమై చీకలగుర్కి గ్రామానికి చెందిన ఓటర్ల జాబితాలను పరిశీలించి ఓట్ల తొలగింపు పిర్యాదుపై కులంకుశంగా విచారణ జరిపారు. ఓటర్ల తొలగింపు ప్రక్రియలో భాగమైన నోటీసుల జారీ, నిబంధనల అమలు తదితర అంశాల గూర్చి ఆరా తీసి నమోదు చేసుకున్నారు. కాగా ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ గురువారం చీకలగుర్కి గ్రామంలో తొలగించబడిన ఓటర్ల ఇళ్లకు వెళ్లి క్షేత్ర విచారణ జరిపే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కాగా ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ విచారణ అనంతరం ఆర్డీఓ రవీంద్ర విలేఖరులతో మాట్లాడుతూ చీకలగుర్కి గ్రామంలో 13 ఓట్లను తొలగించారని ఎమ్మెల్యే పిర్యాదు చేసిన క్రమంలో ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ విచారణ జరిపి అన్ని విషయాలను నమోదు చేసుకున్నారన్నారు. ఇప్పటికైతే విచారణ పూర్తి అయిందని తదుపరి నిర్ణయం ప్రిన్సిపల్ సెక్రెటరీపైనే ఆధారపడి ఉందన్నారు.

దర్గాను సందర్శించిన జిల్లా కలెక్టర్

బాబయ్య స్వామికి చాదర్ తీసుకెళ్తున్న కలెక్టర్, సబ్‌కలెక్టర్

పెనుకొండ, జనవరి 4 ప్రభాతవార్త

ప్రసిద్ధ పెనుకొండ బాబయ్య స్వామి దర్గాను బుధవారం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, సబ్ కలెక్టర్ కార్తిక్‌లు సందర్శించారు. ఈసందర్భంగా పీఠాధిపతి తాజ్‌బాబా, సలావుద్దీన్ బాబా ఆధ్వర్యంలో పక్కీర్ల జల్సాలతో ముఖ్య అతిథులకు ముస్లిం సాంప్రదాయ రీతిలో ఘనస్వాగతం లభించింది. అనంతరం సందల్ మహాల్ నుంచి చాదర్‌ను ఊరేగింపుగా తీసుకెళ్లిదర్గా సమాధికి సమర్పించి ప్రత్యేక దైవ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా పెనుకొండ బాబయ్య దర్గా విరజిల్లుతోందని తెలిపారు. వందల సంవత్సరాల క్రితం బాబయ్య స్వామి తన మహిమలతో సూఫీ తత్వ ఉపన్యాసాలతో దైవ చింతనవైపు భక్తులను ఆకర్షింపచేసినట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 750 వార్షిక గంధం, ఉరుసు ఉత్సవ వేడుకల భాగంగా పీఠాధిపతి తాజ్ బాబా ఆహ్వానం మేరకు రావడం జరిగిందన్నారు. ఎంతో భక్తి విశ్వాసాలతో కుల మతాలకు అతీతంగా ప్రజల నుంచి పూజలు అందుకుంటున్న దర్గా ఉత్సవ వేడుకలు జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా పీఠాధిపతి తనయుడు సలావుద్దీన్ బాబా నేతృత్వంలో అతిథులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు స్వర్ణలత, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహ్మద్ రఫి, వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ ఇమ్రాన్, మస్తాన్ బాబా, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబు పర్యటనకు ఆటంకాలు

-మాజీ మంత్రి కాలువ

రాయదుర్గం, జనవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అరాచక పాలనలో పౌరుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నారని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన రాయదుర్గం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రతి పక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో ప్రజలను కలుసుకోకుండా పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఓటమి భయంతోనే జగన్ ఇలాంటి కుతంత్రాలకు తెగబడుతున్నారనా న్నారు.క్షుద్రశక్తుల చేతిలో రాష్ట్రం ఎంతగా విలవిల్లాడిపోతోందో, ప్రజాస్వామ్యం అడుగడుగునా ఎంతగాను పరాభవానికి గురవుతుందో కుప్పంలో జరుగుతున్న సంఘనలే ప్రత్యక్ష ఉదాహరణలు అన్నారు. వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన నెం: 01 జి.ఓను అడ్డుపెట్టుకుని చంద్రబాబు స్వంత నియోజకవర్గంలో సభలు పెట్టకుండా ప్రజలను కలవకుండా ఆంక్షలు విధించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నిన్నటి రోజు విజయనగరంలో మంత్రి బోత్స సత్యనారాయణతో పాటు వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీకి జీ.ఓ నెంబ: 01 ఎందుకు వర్తించదని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి రాజమండ్రి పర్యటనలో రోడ్డుకు అడ్డంగా బారికేడ్లతో ప్రజల రాకపోకలకు తీవ్ర విఘాతం కల్పించడంతోపాటు పౌరుల హక్కుల్ని హరించిన అధికారులకు సదరు జీ.ఓ ఎందుకు వర్తించదని నిలదీశారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన నాయకుడు జాతీయ స్థాయిలో గౌరవ మర్యాదలు పొందుతున్న నారా చంద్రబాబునాయుడు పర్యటనకు అడ్డంకులు సృష్టిస్తున్న పోలీసులకు వెనకుండి నడిపిస్తున్న శక్తులేమిటో ప్రజలందరిక తెలుసన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకుంటున్న జగన్‌రెడ్డి రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన హెచ్చరించారు. ఒక వైపు జీ.వో నెం: 240 తీసుకోచ్చి పత్రికలను నియంత్రించడానికి గతంలో సీయం కుట్రలు చేశాడన్నారు. అదే క్రమంలో నేడు ప్రతిపక్ష పార్టీలు సభలు, సమావేశాలు నిరసన కార్యక్రమాలు చేసుకోవడానికి వీలు లేకుండా కొత్త సంవత్సరంలో తెచ్చిన జీ.ఓ నెం: 01 ను జగన్ నిరంకుశ విధానాలకు పారాకాష్టగా కాలవ అభివర్ణించారు. తమ అధినేత చంద్రబాబునాయుడు పర్యటను అడ్డుకుంటే మాత్రం రా ష్ట్ర వా ్యప్తంగా పెద్ద ఎత్తున ప్రతిఘటిస్తామన్నారు. చంద్రబాబునాయుడు జోలికోస్తే మాత్రం ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని , రాజకీయంగా జగన్‌మోహన్‌రెడ్డి నూకలు చెల్లిపోతాయని ఈసందర్భంగా కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పనుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు హనుంతరెడ్డి, కురుబ హనుమంతు, వార్డు ఇంచార్జ్ రామాంజి, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు గాజుల వెంకటేసులు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు కడ్డిపూడి మహబూబ్‌బాషా, బిసి సెల్ అధ్యక్షులు పూజారి తిప్పయ్య, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జమీల్ ఖాన్, వేణు, , మాజీ కౌన్సిలర్లు సుమలత, వై. వెంకటేసులు, ఎస్సీ సెల్ మల్లి, నాగయ్య, ఖైదీ, వెంకటేసులు, కావలి రవి, పైతోట అంజి, బుదూరు తిప్పేస్వామి, కొండాపురం శ్రీనా కెడిమి తిప్పేస్వామి, కరెన్న, భజంత్రీ కృష్ణ, యువత అశోక్, దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ నియోజకవర్గంలో
6వేల ఓట్ల తొలగింపు అనుమానాస్పదం..!

మీడియాతో మాట్లాడుతున్న ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

-ఓట్ల తొలగింపుపై ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీకు సమగ్ర వివరాలతో పిర్యాదు చేశా
-చీకలగుర్కిలో ఓట్ల తొలగింపుపై ఏఈఆర్‌ఓ, ఈఆర్‌ఓలపై చర్యలు తీసుకోవాలి
-ఈసీఐ సభ్యులు విచారణ వస్తున్నారనే రాత్రికిరాత్రే బీఎల్‌ఓలను తొలగించారు
-విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 4 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో 2019తో పోల్చితే ఇవాల్టికి 6,000 ఓట్ల తొలగింపు అనుమానాస్పదంగా ఉందని చావులు, దూప్లికేట్లు, వలస పేరుతో ఓట్లను నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి ఓటరుకు సమాచారం ఇవ్వకుండా తొలగించారని వాటిపై సమగ్ర విచారణ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్ కుమార్‌కు సమగ్ర వివరాలతో పిర్యాదు చేశానని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ తెలిపారు. జిల్లా కేంద్రం అనంతపురంలో ప్రిన్సిపల్ సెక్రెటరీతో సమావేశానికి హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను చేసిన పిర్యాదుపై ఎన్నికల సంఘం స్పందిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. విచారణ కోసమే క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చామని ప్రిన్సిపల్ సెక్రెటరీ తనకు చెప్పారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని పలుగ్రామాల్లో ఏకపక్షంగా జరిగిన ఓట్ల తొలగింపుపై తాను గత ఏడాది ఏప్రిల్, అక్టోబర్ నెలల్లో కేంద్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశానన్నారు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర సంఘానికి వారు జిల్లా అధికారులకు ఈ విషయమై వివరణ కోరగా అనేక విచారణ జరిగాయన్నారు. తాను ప్రధానంగా చీకలగుర్కి గ్రామంలో ఓట్ల తొలగింపుపై పిర్యాదు చేసివుండటంతో ఇందుకు స్పందించి కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు బుధవారం విచారణ వస్తున్నారని ఇద్దరు బీఎల్‌ఓలను మంగళవారం రాత్రికిరాత్రే సస్పెండ్ చేశారని వారితోనే ఇది ఆగకూడదని బీఎల్‌ఓలు కేవలం ప్రతిపాదిస్తారని వాటిని ఆమోదించే ఏఈఆర్‌ఓ, ఈఆర్‌ఓలపై చర్యలు తీసుకోకుంటే ఎన్నికల సంఘంపై నమ్మకం పోతుందన్నారు. ఓట్ల తొలగింపుపై ఏఒక్క ఓటరుకు ఫారమ్-7 జారీ చేయలేదన్నారు. జారీ చేయకపోగా తాను పిర్యాదు చేసిన నేపథ్యంలో విచారణ మోదలుకాగా దాన్ని కప్పిపుచ్చుకోవడానికి పాత డేట్లతో ఫారమ్-7లో సంతకాలు తీసుకోవడానికి ప్రయత్నంచేసి కొన్నింటికీ పాత డేట్లతో సంతకాలు తీసుకొని మరికొన్ని సంతకాలను ఫోర్జరీ చేశారన్నారు. డిగ్రీ చదివిన ఓటరు పేరును తెలుగులో సంతకంచేసి అడ్డంగా దొరికిపోయారన్నారు. ఇంకెవరో సంబంధంలేని వ్యక్తులతో మీఓట్లు చేర్చుతున్నామని మంగళవారం కూడా సంతకాలు తీసుకునే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. 6వేల ఓట్ల తొలగింపుపై తాము ర్యాండమ్‌గా 200 మందిని విచారిస్తే 150 మందికిపైగా తమకు ఎలాంటి నోటీసులు అందలేదని చెప్పారని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ వివరించారు.

ప్రజల సొమ్ము పంది కొక్కులా మెక్కిన జన్మభూమి కమిటీలు

- తప్పు చేశామని నిరూపిస్తే ప్రాణాన్ని తీసుకుంటా - ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్‌పెంచుతున్న సీఎం
- నాపై అసత్య ప్రచారాలు చేస్తున్న టిడిపి- ప్రజలకు సేవ చేయడమే నా కుటుంబ ధ్యేయం
- రాష్ట్ర సుభిక్షంగా ఉండాలంటే సీఎం జగనన్న తోనే సాధ్యం - విప్ కాపు రామచంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి,నూతనంగా మంజూరు అయిన పింఛన్లు అందజేస్తున్న విప్ కాపు

గుమ్మఘట్ట, జనవరి 4 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే పరమావది, ప్రజల శ్రేయస్సే ధ్యేయం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల రథసారథి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగంగా దశల వారీగా అవ్వ తాతలకు ఎన్నికల మేనిఫెస్టో పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేరుస్తూ జగనన్న పాలన పట్ల రాష్ట్ర ప్రజానీకం నమ్మకం, విశ్వాసంతో మెలుగుతున్నారు. మండలంలోని రెండు వందల ఇరవై ఆరు నూతనంగా మంజూరు అయిన పెరిగిన పింఛన్లను పంపిణీలో భాగంగా మండల కేంద్రమైన గుమ్మఘట్ట తహశ్శల్దారు ఆవరణంలో పింఛన్లపంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎ మ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, జడ్పిటిసి మహేష్, ఎంపిపి భవాని, కన్వీనర్ మంజునాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడి నెరవేరుస్తామన్న హామీలు నెరవేరుస్తూ రాష్ట్రంలో సుపరిపాలన సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. రాష్ట్రం రాబోవు రోజుల్లో సుభిక్షంగా ఉండాలంటే రాబోవు ఎన్నికల్లోముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని ఆయన ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నెల్లూరు జిల్లాలో చంద్రబాబునాయుడు 8 మందిని పొట్టనపెట్టుకున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో గతంలో ఏ ప్రజా ప్రతినిధి చేయని కార్యక్రమాలు చేసి చూపించామన్నారు. నాపై అసత్య ప్రచారాలు టీడీపీ చేస్తోంది. ప్రజలు వీటిని నమ్మవద్దన్నారు. ఎవరైనా నిరూపిస్తే ప్రాణం తీసుకుంటానని విప్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిఎస్.మహేష్, మండల కన్వీనర్ బోయ మంజునాథ్, ఎంపిపి భవాని, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దారు వేణుగోపాల్, ఎస్సై సునీత, ఎస్సీ సెల్ రాష్ట్రకార్యదర్శి బిటిపి గోవిందు, ఆర్‌టి కాంతరెడ్డి, గోనభావి ప్రతాప్‌రెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు రామాంజినేయుల, రైతు సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు రాజు, బిటిపి వన్నూరుస్వామి, గుమ్మఘట్ట చిత్రశేఖరప్ప, సర్పంచులు, ఎంపిటిసిలు సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

సభ హాజరైన జనం

అజ్ఞానుల సరసన మరో అజ్ఞాని..!

- మీలా కొంపలు ముంచే నైజం కాదు మాది..!- మాజీ ఎమ్మెల్యే జేసీకి సీవీ రమణారెడ్డి చురకలు

తాడిపత్రి, ప్రభాతవార్త

మాట్లాడుతున్న సీవీ రమణారెడ్డి

రాయలచెరువులోని కొందరు అజ్ఞానుల సరసన తాడిపత్రికి చెందిన మరో అజ్ఞాని జేసీ ప్రభాకర్‌రెడ్డి చేరి మా మీద అవాకులు, చెవాకులు పేలడం అతని అజ్ఞానానికి నిదర్శనమని రాయలచెరువుకు చెందిన స్వచ్ఛంద సేవకులు సీవీ రమణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం రాయలచెరువుకు వచ్చి తనపై లేనిపోని ఆరోపణలు చేసిన జేసీ ప్రభాకర్‌రెడ్డి తీరుపై ఆయన మండి పడ్డారు. దేరాబాబాలాంటి అవతారంలో వచ్చి తనకు తెలిసిందే వేదమన్నట్లు నోటికొచ్చినట్లు వాగితే ప్రజలే మరోసారి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఫ్యాక్టరీల కాలుష్యం వల్ల ప్రమాదం ఉందని రైల్వే శాఖ ఫిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులతో పాటు న్యాయస్థానం కూడా వాటిని మూసివేయడం సమంజసమేనని చెప్పిన విషయం తెలుసుకోకుండా తామేది చెబితే అది ప్రజలు నమ్ముతారులే అనే భావనతో మాట్లాడే స్థానిక అజ్ఞానులకు మరో పెద్ద అజ్ఞాని తోడయినట్లుగా పరిస్థితి తయారైందని ఆయన అన్నారు. అయినప్పటికీ చట్టంలో ఏమైనా వాటిని కాపాడే అవకాశాలు ఉంటే కాపాడాలనే సదుద్దేశంతో తాను ప్రయత్నం చేశానే తప్ప జేసీ ప్రభాకర్‌రెడ్డిలా గడ్డం కాలుతుంటే చుట్ట అంటించుకునే రకం తాను కాదని ఆయన ఎద్దేవా చేశారు. అందరం కలిసికట్టుగా ఉన్న తమ గ్రామంలో కొందరు దుష్టశక్తులతో కలిసి విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేసి రాజకీయ లబ్ధిపొందాలనే తుచ్ఛ ఆలోచనలను మానుకోవాలని సీవీ రమణారెడ్డి జేసీకి హితవు పలికారు. మండలంలో ఏ ఒక్కరిని అడిగినా తామేంటో చెబుతారని, మీలాంటి అజ్ఞానుల మాటలు నమ్మే పరిస్థితిలో స్థానిక ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు. ఎమ్‌డీఎల్ విషయంలో కొందరు చట్ట విరుద్ధంగా ట్రాన్సిట్ ఫారాల్లో మార్పింగ్‌కు పాల్పడిన కారణంతోనే ఎమ్‌డీఎల్‌లు నిలిపివేశారనే కనీస పరిజ్ఞానం లేకుండా దొంగలకు దొంగలే వత్తాసు పలికినట్లు మాట్లాడటం అతనికి ఇంగితజ్ఞానం లేదనడానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఎమ్‌డీఎల్ విషయంలో పొరపాటు చేయలేదని నిరూపించుకోవడానికి బిల్లులు అందజేసినవారికి మినహాయింపు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు నివేదించే ప్రయత్నం చేస్తుంటే మమ్మల్ని విమర్శించడం వారికి

మిగతా 3లో...

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ప్రభుత్వం

-నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌సి

నూతన పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్

లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన లేపాక్షిలోని వెలుగు కార్యాలయంలో ఎంపిపి వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుకలో భాగంగా నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి సంవత్సరం 2 వేల నుండి 2750 రూపాయల వరకు పెంచి అవ్వతాతలతో పాటు ఫించన్‌దారుల ముఖంలో ఆనందం చూస్తున్నారన్నారు. అన్ని వర్గాల వారికి మేలు చేసిన ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని ఆయన కొనియాడారు. ఈ కార్య క్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచు ఆదినారాయణ, వైస్ ఎంపిపిలు అంజనరెడ్డి, లీలావతి, సర్పంచులు అశ్వత్థనారాయణ, మంజునాథ్, వసుంధర, ప్రభాకర్‌గౌడ్, ఎంపిటిసిలు నాగజ్యోతి ప్రభాకర్, మంజునాథ్, నాగరాజు, కో ఆప్షన్ మెంబర్ బషీర్, సీనియర్ నాయకులు శంకరప్ప, చలపతి, సంజీవరాయప్ప, నాయనపల్లి తిప్పన్న, మైదుగోళం రామాంజి, సిరివరం యువనాయకుడు బాబు, తిప్పన్న, నాగేపల్లి శంకర్‌రెడ్డి, కొత్తపలి ్ల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి

పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 04 ప్రభాతవార్త, : పంచాయితీ కార్యదర్శులు, వెల్‌ఫర్ అసిస్టెంట్‌లతో భుధవారం ఎంపిడిఓ వెంకట్‌నాయుడు ఎంపిడీఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు సమావేశంతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ గ్రామాల లో హౌస్ ట్యాక్స్,పింఛన్ వెరిఫికేషన్,భవన నిర్మాణాలు,శనిటేషన్,ఇతర కార్యక్రమాలపై సమీక్షాసమావేశం నిర్వహించి కార్యక్రమాలలో చురుగ్గా ముందుకు సాగేలా చూడాలని సూచించారు

పెద్దనపల్లిలో రెండు గడ్డివాములు దగ్ధం - రూ.60 వేలు నష్టం

దగ్ధమవుతున్న గడ్డివాములు

చిలమత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని పెద్దనపల్లి గ్రామానికి చెందిన రైతులు లక్ష్మన్న, ఆదినారాయణ రెడ్డిలకు చెందిన రెండు గడ్డివాములు మంగళవారం అర్ధరాత్రి దగ్ధమయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో ఈ సంఘటన జరిగింది. దీంతో దాదాపు 60 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. పశువుల మేత కోసం వేసుకున్న గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయని వ వ్యవసాయాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు్ల వారు తెలిపారు.

కోడూరు గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వినతి

వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

చిలమత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని కోడూరు గ్రామంలో నెలకొన్న వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య, స్మశానవాటిక దారి సమస్యకు పరిష్కారం తదితర సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కోడూరు గ్రామంలోని బిసి కాలనీలో వీధిలైట్లు సక్రమంగా వెలగడంలేదన్నారు. సిసి రోడ్డు మట్టిపేరుకపోయి దిబ్బలుగా మారాయన్నారు. డ్రైనీజీలు పూడికతో నిండిపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయన్నారు. వర్షం నీరు రోడ్లపై నిలబడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోడూరు బిసి కాలనీకి స్మశానవాటిక మద్దప్పల్లి వద్ద వుందని అక్కడ ఎవరైనా చనిపోతే తీసుకెళ్లడానికి సక్రమంగా రోడ్డు లేకపోవడంతో ఉన్న మట్టిరోడ్డు ఇరుపక్కల చెట్లు పెరిగి కుషావతి నదిలో నుండి స్మశానవాటికకు వెళ్లే పరిస్థితి దీంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే సంతమార్కెట్‌ను శుభ్రం చేయాలని, మార్కెట్ గదులు నిర్మాణాలు చేపట్టాలని, వసతులు కల్పించాలని, మంజూరైన మధురేపల్లి రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామచంద్ర, కార్యదర్శి రమేష్, నరసింహ, పాల్గొన్నారు.

మొండి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని అంతమొందించాలి

కరపత్రం చూపుతున్న నాయకులు, కార్యకర్తలు

చిలమత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త : ఇదేం ఖర్మతో మన రాష్ట్రానికి పట్టిన ఈ నిరంకుశ పాలనను అంతమొందించే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని కన్వీనర్ రంగారెడ్డి పేర్కొన్నారు. మండలంలో చాగలేరు పంచాయతీలోని పెద్దిరెడ్డిపల్లి, పోతులపల్లి గ్రామాల్లో ఇదేం ఖర్మ - ఇదేం రాజ్యం కార్యక్రమం జోరుగా సాగింది. ఇందులో భాగంగా ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, ప్రజావ్యతిరేక విధానాలను తెలుపుతూ ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బిసి సెల్ అధ్యక్షులు మాజీ సర్పంచు కొడికొండ బాలాజీ, మండల ఉపాధ్యక్షులు రామప్ప, మాజీ సర్పంచు అశ్వర్థప్ప, యూనిట్ ఇన్‌చార్జ్ రామచంద్ర, మల్లిరెడ్డి, నాయకులు ఆదినారాయణ, నారాయణప్ప, మరవపల్లి శ్రీరమప్ప, పాలేపల్లి వెంకటేష్, ఆదిమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు, బూత్ ఏజెంట్ కల్లుకుంట నరసింహయ్య, పెద్దిరెడ్డిపల్లి బూత్ ఏజెంట్ బాలాజీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మవద్దు.. వరి ధాన్యం కొనుగోళ్లను రైతులు ఉపయోగించుకోండి

- జిల్లా సివిల్ సప్లై మేనేజర్ నీలమయ్య

వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, జనవరి 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్, గౌనూర్ గ్రామాల వద్ద రైతులు నిల్వ ఉంచుకున్న వరి ధాన్యాలను బుధవారం జిల్లా సివిల్ సప్లై మేనేజర్ నీలమయ్య పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ.. ఉద్దేహాల్ గ్రామంలోని సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తామని ఒక ఎకరాకు 25 క్వింటాళ్లు కొనుగోలు చేస్తామన్నారు. ఏ గ్రేడ్ రకం వరి ధాన్యాన్ని 2060 రూపాయలు, బిగ్రేడ్ వరి ధాన్యాన్ని 2040 ప్రకారం కొనుగోలు చేయనున్నట్లు మండలంలో 4200 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేస్తామని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు ప్రభుత్వానికి వరి ధాన్యం అమ్మితే నేరుగా రైతు ఖాతాల్లోనే డబ్బులు జమా అవుతాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తహశీల్దారు శ్రీనివాసులు, సబ్ డివిజన్ కోఆర్డినేటర్ చంద్రమోహన్, సిఇఓ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న దృశ్యం

జిఓ నెంబర్-1ని రద్దు చేయాలి - సిపిఐ

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా జిఓ నెంబర్-1ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శివప్ప మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి రాస్తారోకోలు, ధర్నాలుచేయడం వల్ల సమస్యల పరిష్కారానికి మార్గాలుగా ఏర్పడ్డాయని అటువంటి ఉద్యమాలను అణిచివేసేవిధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వాలు గతంలో అనేక ఉద్యమాలు చేశారు, అనేక పోరాటాలు చేశారని అధికారంలోకి వచ్చారు అధికారంలో వున్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో వున్నప్పుడు ఒక మాట మాట్లాడడం సరికాదన్నారు. గత దశాబ్దాల కాలంలో ఉద్యమాలతో పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అయ్యాయే కానీ వేరేమార్గాలద్వారా కాదని ప్రజాస్వామ్యానికి ఉపయోగపడేలా వుండాలన్నారు. జిఒ నెంబర్-1ని వెంటనే రద్దు చేయకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్‌కుమార్, మారయ్య, హేమంత్‌కుమార్, మంజునాథ్, పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

శెట్టూరు, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలో స్థానిక ఓటర్లను ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగ రాజు మండలంలోని ఉపాధి మీ ఆఫీస్ ఎమ్మార్వో ఆఫీస్, కస్తూర్బా స్కూల్ మోడల్ స్కూల్ జడ్పిహెచ్ఎస్ స్కూల్ వివిధ ప్రభుత్వ ఉద్యోగులను, ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరిని మర్యాద పూర్వకంగా కలిసి తనకు తమ అమూల్యమైన ఓటు హక్కును వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నామని అందరిని కలిసి తను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

వలంటీర్‌పై ఎలుగుబంటి దాడి

గాయపడిన వలెంటీర్

శెట్టూరు, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని యాటకల్లు గ్రామంలో ఎలుగుబంటి దాడి కలకలం రేపింది. ఘటనలో వలంటీర్ హనుమంతురాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని స్థానికులు కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఎలుగుబంటి సంచారంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎలుగుబంట్లు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

నక్కల పల్లిలో గ్రామ సభ

గ్రామ సచివాలయంలో అభివృద్ధి పనులపై మాట్లాడుతున్న సర్పంచు

బెలుగుప్ప, జనవరి 4 ప్రభావార్త : మండల పరిధిలో బుధవారంపంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, సర్పంచు రామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో 2023-24కు సంబంధించిన పంచాయితీ ప్రణాళిక అభివృద్ధిపై ప్రజలతో వార్డు మెంబర్లతో చర్చించారు. గ్రామంలో సిసి రోడ్లు, మురికి వాడలకు సంబంధించిన డ్రైనేజీలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతిఇంటికీ జల్‌జీవన్ మిషన్ ట్యాప్ ద్వారా మంచి నీటి కొళాయిని అందిస్తామని దీనికి 11 లక్షలు పంచాయితీకి వచ్చాయని తెలిపారు. అందులో భాగంగా 2023-24కు సంబంధించిన ఉపాధి పనులను కూడా 30 లక్షలకు ఎస్టిమేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామిరెడ్డి, విఆర్ఓ హనుమంతరావు, గ్రామ ఇంజినీర్ సరస్వతి, డిజిటల్ వెల్ఫేర్ రామ్మోహన, శశికళ, తిప్పారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ దీక్షలు

భక్తులు మాలదారణ చేసిన దశ్యం

గుత్తి, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని సేవాఘడ్‌లో వున్న బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబదేవిమాతల మాలదారణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు గురువు రాజేంద్రప్రసాద్ దీక్షలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో పలు తాండాలతో పాటు బీదర్ నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు .

మైదుగోళంలో ట్యాబ్‌లు పంపిణీ

విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేసిన దృశ్యం

లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త : మండలం లోని మైదుగోళం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఇఒ నాగరాజు చేతుల మీదుగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించేందుకు ట్యాబ్‌లను విద్యార్థులకు అందచేయ డం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాలను శాస్త్రీయ దృక్పథంతో అభ్యసించాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా వైద్యసేవలు

వైద్యశిబిరానికి హాజరైన దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త : ఇంటింటికి ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా వైద్యసేవలు అందించడమే ఎమ్మెల్యే బాలకృష్ణ ధ్యేయమని మండల టిడిపి కన్వీనర్ రంగారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం చాగలేరు పంచాయతీలోని పెద్దరెడ్డిపల్లి, పోతులపల్లి గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు సొంత ఖర్చుతో మెరుగైన వైద్యసేవలు అందించాలన్న సంకల్పంతో నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరాలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో దాదాపు 120 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్య క్రమంలో అసెంబ్లీ బిసి సెల్ అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు రామప్ప, మాజీ సర్పంచులు అశ్వర్థప్ప, రామచంద్ర, ఆదినారాయణ, మల్లిరెడ్డి, నారాయణప్ప, బాలాజీ, అంజి, ప్రకాష్, రమేష్, నాగరాజు, రాము, శివప్ప, గోపాల్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీదేవమ్మ అవ్వ జాతరలో పాల్గొన్న యువనేత భీంరెడ్డి

దేవరలో పాల్గొన్న యువనేత భీంరెడ్డి

విడపనకల్లు, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని ఉండబండ గ్రామంలో బుధవారం శ్రీదేవమ్మ అవ్వ గ్రామదేవత జాతర మహోత్సవానికి వైసిపి నాయకులు పి.భాస్కర్ ఆహ్వానం మేరకు అనంతపురం జిల్లా ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి తనయుడు జిల్లా ఖోఖో అధ్యక్షులు వై.భీంరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు భూమా వన్నూరస్వామి, మాలింగ, గడేకల్ పొంపతి, రాంబాబు, రేణుమాకులపల్లి సర్పంచు బి.రామాంజినేయులు, సురేష్, వ్యాసాపురం ఉలిగప్ప, బుసప్ప, దూదెకుంట సూరి, చాబాల గురు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ క్రీడాపోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

-కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

పోటీలకు ఎంపికైన వారితో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తదితరులు

ఉరవకొండ, జనవరి 4 ప్రభాతవార్త : కాకినాడ జేఎన్‌టీయూలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఉరవ కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పలువురు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కె. అరుణజ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ బుధవారం తెలిపారు. ఎస్.కె.యూనివర్సిటీ గ్రూప్-ఎ పోటీలు అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగాయన్నారు. ఇందులో ఖోఖో విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విజేతగా నిలిచిందన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎ.సురేష్ (మోదటి బీకాం), టి.భరత్‌కుమార్ (మోదటి బీకాం), టి.జయరాములు (థర్డ్ బీకాం), కె.శ్రీనివాసులు (సెకండ్ బీకాం), జి.రవి (థర్డ్ బీకాం), ఎస్.దినేష్ (థర్డ్ బీకాం)లు సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 7వ తేదీ నుండి 9 వరకు కాకినాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. బాల్ బాడ్మింటన్ విభాగంలో బి.వెంకటరమణ, (థర్డ్ బీకాం) ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎస్.కె. యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న వైసీపీ సర్కార్

- టిడిపి కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రభుత్వ జీఓ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జనవరి 4 ప్రభావార్త : సభలు సమావేశాలను నిషేదిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్ విడుదల చేసిన జీవో నెంబర్ 1861 బ్రిటీష్ పాలనను తలపిస్తోందని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. బుధవారం ఉదయం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకర్లు సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. సభలు సమావేశాలు నిర్వహించడానికి పోలీస్ యాక్ట్ 1861 అమలు చేయడం గతంలో బ్రిటీస్ పాలకులు కూడా ఈ విధంగా చేయలేదన్నారు. తెలుగు దేశం పార్టీ అధినేతనారా చంద్రబాబునాయుడు సభలకు వస్తున్న ప్రజలను చూసి భయపడి జడుసుకునొ ఇటువంటి జీవోలు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు కొన్ని ప్రత్యేక ప్రత్యేక పరిస్థితులలోనే ఇస్తామని జీవో విడుదల చేయడం ఇది కేవలం వైసీపీ కార్యకర్తలకు వర్తిస్తుందన్నారు. ఇతర పార్టీలకు వర్తించదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మాజీ మంత్రి లోకేష్‌బాబు పాదయాత్రను అడ్డుకోవడానికి ముందస్తుగా వేసిన ప్రణాళిక తప్ప మరొకటి కాదని తెలిపారు. చంద్రబాబు సభలకు విపరీతంగా జనం వస్తుండటంతో కేవలం ఆ సభలను అడ్డుకోవాలని కుట్రతో ఇటువంటి రాత్రికి రాత్రి నల్ల జీవోలను విడుదల చేశారన్నారు. గతంలో లక్షల మందితో సభలు నిర్వహంచిన కూడా జరగని తొక్కిసలాటలు ఇప్పుడు జరగడం ఇది ముందస్తు కుట్రలో భాగంగానే జరుగుతోందని ఆయన విమర్శించారు. చంద్రబాబు పర్యటనలకు వస్తున్న ప్రజాధరణ చూసి వైసీపీ నాయకుల వారికి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల వారు తేదేపా పార్టీకి మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల సభలు జరిగే చోట పోలీసు రక్షణ కల్పించే బాద్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ జీవోను రద్దు చేయాలని ఆయన కోరారు.

గడపగడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీయం జగన్‌దే

- ప్రభుత్వ విఫ్ కాపు

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాపు

రాయదుర్గం, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని బొమ్మక పల్లి, రాయంపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి హాజరై ఇంటికి వెళ్లి సీయం జగన్ జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు అవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఎంత లబ్దిపొందారో తెలియజేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైస్ జగన్ ప్రభుత్వం కలకాలం సంతోషంగా ఉండాలని ప్రజలు ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఫించన్లు

సమావేంలో మాట్లాడుతున్న జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధ

బత్తలపల్లి, జనవరి 4 ప్రభాతవార్త : అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల వారికి ఫించన్లు పంపిణి చేస్తున్న ముఖ్యమంత్రిని అందరూ గుర్తుంచుకోవాలని ఎంపిపి గుర్రం వనజ, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధలు అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కొత్తగా మంజూరైన ఫించన్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6298మందికి మండలవ్యాప్తంగా ఫించన్లు అందిస్తున్నామన్నారు. జనవరి 1వ తేదీకి కొత్తగా 243మందికి ఫించన్లు మంజూరయ్యాయన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి మూడవ సంవత్సరంలోనే ఫించను రూ. 2750లుకు పెంచిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి ఆప్తుడయ్యాడన్నారు. మన ఎంఎల్ఏ కేతిరెడ్డి వెకటరామిరెడ్డి చొరవతోనే మండలంలో ఫించన్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన ఫించన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపిలు వెంగళరెడ్డి, సాకే పార్వతి, తహశీల్దార్ యుగ్వేరిదేవి, ఎంపిడిఓ సాయిమనోహర్, ఎంపిటిసి సభ్యులు కోటి నరేష్, సర్పంచు అక్కిం కాశమ్మ, కరీంసాబ్, జిక్రియ పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన ఫించన్లు పంపిణి చేస్తున్న ఎంపిపి, జెడ్పిటిసి తదితరులు

వైకాపా నేతను పరామర్శించిన ఎంపి రంగయ్య

వైకాపా నేతను ఎంపి పరామర్శిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 4 ప్రభాతవార్త : గుత్తి మున్సిపల్‌చైర్‌పర్సన్ భర్త వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా రోడ్డు ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో బుధవారం అనంతపురం ఎంపి తలారి రంగయ్య ఆయనను పరామర్శించారు. ఈనెల 31న ఆయన బైకును కారు ఢీ కొనడంతో గాయపడి కర్నూల్‌లో చికిత్స అనంతరం ఇంటికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపి ఆయనను పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఉత్పత్తులకు మంచి రోజులు వచ్చాయి

పంట పాలంలో పరిశీలిస్తున్న వ్య

బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

- నగర మేయర్ మహ్మద్ వసీం

అంధులకు వస్త్రదానం చేస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త

దివ్యాంగ విద్యార్థులు బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని నగర మేయర్ మహ్మద్ వసీంసూచించారు. లూయిస్ బ్రెయిలీ జయంతినిపురస్కరించుకుని నగరంలోని పిటిసి మైదానంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి, కృష్ణ కళామందిర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ కార్యక్రమాలలో మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. అందుల ఆరాధ్య దైవం, గురువు లూయిస్ బ్రెయిలీ అన్నారు. అంధులకు లిపి కనుగొని వారి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. లూయిబ్రెయిలీ స్వశక్తి, పట్టుదలతో అంధులు చదివేందుకు బ్రెయిలీ లిపి తయారు చేశారన్నారు. అంధులు మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. అంధులు తలుచుకుంటే ఏదైనా సాధించ వచ్చని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం అంధులు, వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంధుల ఉద్యోగుల అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి జలంధర్‌రెడ్డి, వెంకటనారాయణ, ఏడి అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

బాబు పర్యటనను అడ్డుకోవడాన్ని ఖండించిన డేగల

శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న డేగల కృష్ణమూర్తి

తెలుగు దేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటనను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తెలుగు దేశం పార్టీ అనంతపురం అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మండలకేంద్రంలోని రామస్వామి దేవాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తుంటే ప్రచార రథాన్ని, డ్రైవర్‌ను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని అధికార పార్టీకి అనుకూలంగా ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా జీవో తీసుకురావడాన్ని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలోటిడిపి బిసిసెల్ నాయకులు కోయగూర పెద్దన్న, ఎస్సీ సెల్ నాయకులు వీరనారాయణ,చిరంజీవి, నారాయణస్వామి, సుధాకర్, మహేష్, నరసింహులు, సురేష్, విజయేందర్ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలో సోహాన దిలీషా విజయం

పామిడి, జనవరి 04 ప్రభాతవార్త

దిలీషాను అభినందిస్తున్న పామిడి వీరాంజనేయులు

పట్టణానికి చెందిన హమాద్ ఉనీషాబేగం దంపతుల కుమార్తె సోహాన దిలీషా ఇంటర్నేషనల్ తైక్వాండో సభ్ జూనియర్ గర్ల్స్ అండర్-18 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పథకాన్ని సాధించటం గర్వించదగ్గ విషయం అని జిల్లా వైసీపీ నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజ నేయులు పేర్కొన్నారు. బెంగళూరు రియాన్ ఇంటర్నేషనల్ పాఠశాల నందు జరిగిన ఓపెన్ అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో ఏటటి కప్ నందు సబ్ జూనియర్ గర్ల్స్ అండర్-18 కేజీల విభాగంలో బంగారు పథకాన్ని సాధించిన సోహాన దిలీషాను పామిడి వీరాంజనేయులు అభినందించారు. తన మనమరాలు సోహన దిలీషా ముమ్ముందు జరుగనున్న ఒలంపిక్ పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ విజయాన్ని సాధించి మరిన్ని పథకాలతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, మాకు మంచి గుర్తింపును తీసుకురావాలని రిటైర్డ్ మేస్త్రీ బాలయ్య ఆకాంక్షించారు. సోహాన దిలీషా తల్లిదండ్రులు హమాద్, ఉనీషాబేగం తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగనాథస్వామికి తులసిదళార్చన

తాడిపత్రిరూరల్, జనవరి 4 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం 19వరోజు పురస్కరించుకుని ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకం, తిరుప్పావైసేవాకాలంతో పాటు సహస్ర తులసిదళార్చన, నివేదన, శాత్తుమొరై, మహామంగళహారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్ యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

అప్రజాస్వామిక జీవోను రద్దు చేయాలి

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో

జీవో ప్రతుల నకళ్లను దగ్ధం చేస్తున్న నాయకులు

ఏపిలో ప్రదర్శనలు, సభలు, ర్యాలీలను నియంత్రించేందుకు సీఎం జగన్ కుట్ర పన్నాడని రాష్ట్ర ప్రభుత్వం విడుత చేసిన అప్రజాస్వామిక జీవోను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆ పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలోని టవర్‌క్లాక్ కూడలిలో జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతునొక్కే చీకటి జీవోను భారత కమ్యునిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. గతంలో ఈస్టిండియా పేరుతో వ్యాపారం కోసం భారతదేశంలోకి చొరబడిన బ్రిటీష్ పాలకులు 1858లో అధికారం చేపట్టి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ 1861ని తీసుకొచ్చారని అయితే అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆమోదించేదని గుర్తు చేశారు. అందులో ఇమిడి ఉన్న 30 యాక్టును మరింత పదును పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు చీకటి జీవోను తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే జీవో తీసుకొచ్చిందని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, రమణ, రాజేష్‌గౌడ్, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, నాయకులు ఎల్లుట్ల నారాయణస్వామి, చాంద్‌బాషా, రమణయ్య, రజాక్, జానకి, కుర్మిద బేగం, కుళ్లాయిస్వామి, మున్నా, మల్లికార్జునతోపాటు ఆ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ (ఆర్‌సిసి) రాష్ట్ర అధ్యక్షునిగా సి.శివానంద

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త

సి.శివానంద

డిసెంబర్ 22న ఆధోనిలో జరిగిన రాయలసీమ కో-ఆర్డినేషన్ కమిటీ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్‌సిసి కమిటీలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎ న్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా అనంతపురం జిల్లా, బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంట పల్లి గ్రామానికి చెందిన సి.శివానందని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సి.శివానంద మాట్లాడుతూ.. శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేసిరాయలసీమకు రావాల్సిన నీరు, నిధులు, నియామకాల పోరాటంకై నాపై నమ్మకం ఉంచి, నాకు రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వాన్ని ఉద్యమాభినందనాలు తెలియజేస్తున్నాను. రాయలసీమ అభివృద్ధి కోసం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ విద్యార్థులు, రైతులు, కార్మికులు, కళాకారులు, ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడానికి నా వంతు భాగస్వామిగా ఉంటానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానన్నారు.

ఇన్‌ట్సో ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి

సాధించిన విజయాన్ని చూపుతున్న విద్యార్థులు

అనంతపురం న్యూటన్, జనవరి 4 ప్రభాతవార్త

బుధవారం ప్రకటించిన ఐఎన్‌టిఎస్ఓ ఫలితాల్లో అనంతపురం జోన్‌కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారని ఎసిఎం సుబ్బారెడ్డి తెలిపారు.

స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య సి అండ్ ఎం బ్యాచ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కచ్చితమైన పాఠయ ప్రణాళిక, ప్రణాళిక బద్ధమైన శిక్షణతో అత్యంత అనుభవం గల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం వలన ఇంతటి ఘన విజయం సాధ్యమైందని అన్నారు. ఇందులో ఎంటిఎస్ఓకు 882 మంది, ఎస్‌టిఎస్ఓకు 807 మంది, ఇటిఎస్ఓకు 763 మంది, జిటిఎస్ఓకు 758 మంది, ఎటిఎస్ఓకు 448 మంది మొత్తంగా 3658 మంది విద్యార్థులు రెండవ లెవెల్‌కు అర్హత సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారకులు అయిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి ఘన విజయం రాష్ట్ర స్థాయిలో మన అనంతపురం జిల్లాకి మాత్రమే సాధ్యమై ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రెండవ లెవెల్‌లో విద్యార్థులకు సరైన శిక్షణ ఇచ్చి, అత్యధిక మంది విద్యార్థులు ఎంపిక అయ్యేలాగా చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, తభసుం, ఖలందర్, షామీనాఖాన్, పర్వీన్‌భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, స్వరూప కోఆర్డినేటర్ రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, డీన్లు శ్రీనివాసరెడ్డి, సిరాజుద్దీన్, రిషిభలా, అప్పలనాయుడు, రవికుమార్, అప్పాలరెడ్డి, ఎంఎస్ఎన్, సత్యనారాయణ, చంద్రమోహన్, గంగాధర్, చంద్రమోహన్, అరుణ్‌కిరణ్, సతీష్, ఓబిరెడ్డి, ఖరీముల్లా, దరియా వాలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువశక్తిని నిర్వీర్యంచేస్తున్న వైసీపీ ప్రభుత్వం

- జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం

మాట్లాడుతున్న జనసేన నాయకులు

అనంతపురం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదిన జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహిస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం మాట తప్పి యువత భవతను నిర్వీర్యం చేశారు. నేటికీ నాలుగు జనవరి ఒకటో తేదిలు పోయినా ఇంత వరకు చెప్పుకోదగ్గ ఒక జాబ్‌క్యాలెండర్ కూడా విడుదలకాలేదు. వారందరికీ అండగా నిలిచేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు రావడం శుభ పరిణామం అని జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12వ తేదిన రణస్థలం వేదికగా మన యువత మన భవిత కొరకు నిర్వహిస్తున్న యువశక్తి కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆసక్తిగల యువత పాల్గొనందుకు ప్రత్యేకమైన ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేకమైన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐటి కేటాయించామన్నారు. వాయిస్ రికార్డర్ ద్వారా పనిచేసే ఈ ఫోన్ నెంబర్లు యువత యువకులు ఏ అంశం మీద మాట్లాడాలి అనుకుంటున్నారో క్లుప్తంగా వాయిస్‌రికార్డు చేసిచెప్పవచ్చు. లేదా ఈ మెయిల్‌కు రికార్డుచేసి పంపవచ్చు. పేరు వివరాలు నమోదు చేయాల్సిన ఫోన్ నెంబర్ 0806932222, ఈ మెయిల్ విఆర్‌విత్‌జెఎస్‌పికెఅట్‌జనసేనపార్టీ.ఓఆర్‌జికు వివరాలను పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలిబాబురావు, ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, ఐటి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, నగర ఉపాధ్యక్షులు జిక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శిలు సంజీవరాయుడు, కిరణ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, విజయ్‌కుమార్ నగర ప్రధాన కార్యదర్శిలు రొళ్ల భాస్కర్, మేదర వెంకటేష్, చక్రపాణి, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్‌బాషా, విశ్వనాథ్, సంపత్, అంజి, ఆకుల అశోక్, నాయకులు చిరు, రాజు, చరణ్, శ్రీనివాస్, హిద్దూ, విజ్జి, చిన్న, మల్లీ పాల్గొన్నారు.

జీఓ నెంబర్ ప్రతుల దగ్ధం

అనంతపురం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

జీవో ప్రతుల నకళ్లను కాల్చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి జారీ చేసిన జీఓ నెంబర్ వన్ ప్రతులను మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. బుధవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రజాక్ నగర్‌లో ప్రభుత్వాన్ని జారీ చేసిన జీవో ప్రతులను దగ్ధం చేస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశ్శారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇలాంటి ఎన్ని జీవోలు తెచ్చినా ప్రతిపక్షాల గొంతు నొక్కలేదన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేపడుతున్న తరుణంలో ప్రభుత్వం భయపడి ఇటువంటి జీవోలు జారీ చేస్తుందని బ్రిటీష్ వారు అప్పట్లో స్వాతంత్ర్యోద్యమ నాయకులను అనచడానికి ఇటువంటి జీవోలు జారీ చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నియోజకవర్గ నియకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిలేరు వాగుకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలి

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కదిరి టౌన్, జనవరి 4 ప్రభాతవార్త

హిందూపురం రోడ్డులోని మద్దిలేరు వాగుకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని బుధవారం సీపీఎం పార్టీ నాయకులు కదిరి మ ఉన్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుకు వినతిపత్రం సమర్పించారు. మద్దిలేరు వాగుకు పంతుల చెరువు, విఠలరాయుని చెరువు, దేవర చెరువు కాలువల ద్వారా నీరు ప్రవహిస్తుందని అలాగే తిప్పాలమ్మ కాలువ ద్వారా కూడా నీరు ప్రవహిస్తోందని ఈ మద్దిలేరు వాగుకు పట్టణంలోని మురుగు నీరు చేరి కలుషితమవుతోందని, వెంటనే రక్షణ గోడ ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడా సుబ్బిరెడ్డి, ముస్తాక్, జగన్‌మోహన్‌చౌదరి, హరినాథ్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జీవో రద్దు చేయాలని టిడిపి, సిపిఐ నాయకుల నిరసన

కదిరి టౌన్, జనవరి 4 ప్రభాతవార్త

అధికార పార్టీ ప్రభుత్వం అమలు చేసిన జీఓ నెంబర్ 1 రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేమయ్య యాదవ్, టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌రాబు, టిడిపి నాయకులు బండారు మనోహర్‌నాయుడు, మోకూరి శెట్టి చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం సిపిఐ, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వం తెచ్చిన ఈ చీకటి జీవోను వెంనటే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించిన వేమారెడ్డికూడలిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామానికి పెద్ద గొడ్డలి పెట్టుగా నిలిచిపోతుందని వారు ధ్వజమెత్తారు.

అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జనవరి 04 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయితీ సిపిఎం కాలనీలో నూతన అంగన్‌వాడి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య స్థానిక నాయకులు,ఐసిడిఎస్ సిబ్బంది,అధికారులతో కలసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీలోని సిపిఎం కాలనీలో స్వంత అంగన్‌వాడి భవనంలేక అద్దే భవనంలో పిల్లలకు విద్యను అదించడం జరుగుతుండంతో అక్కడ స్వంత భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో జెడ్పిటిసి చంద్రకుమార్,ఉప సర్పంచ్ రమేష్,స్థానిక నాయకులు,ఐసిడిఎస్ సిబ్బంది,అధికారులతో కలసి నూతన అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరసింహరెడ్డి,వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు,పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

పొలంబడి పద్ధతులను పాటించండి

-జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్

బుక్కరాయసముద్రం జనవరి 4 ప్రభాతవార్త

పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయాదికారి చంద్రనాయక్

పొలంబడి పద్ధతులను పాటించండి అదిక దిగుబడులు సాదించండని జిల్లా వ్యవ సాయాదికారి చంద్ర నాయక్ పిలుపునిచ్చారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలో క్లస్టర్ స్థాయి పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన రైతులతో మాట్లడుతు రసాయన మందులు వాడకుండ ప్రకృతిలో లబించే వేప కషాయాన్ని వాడి పురుగుయెక్క గుడ్డు దశను నిర్మూలించాలి.రసాయనిక ఎరువులను అనగా సూటి ఎరువులను పైపాటుగా వేసుకోవాలని కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో వేసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో విత్తన ధ్రవీకరణ సంస్థ అధికారి రవికుమార్,మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, సర్పంచు సద్దారమేష్,మండల రైతు భరోసాకేంద్రం ఇన్‌చార్జి,రైతులు తదితిరులు పాల్గొన్నారు.

సచివాలయ ఆకస్మికంగా తనిఖీ

బుక్కరాయసముద్రం జనవరి4 ప్రభాతవార్త

సచివాలయంను తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-4 ను బుదవారం ఎంపిడిఓ తేజోత్స్న ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ తనిఖీలో భాంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించాలని సూసించారు. రికార్డు నిర్వహణ సక్రమంగా ఉండలని సూసించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తేజోత్స్న సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

నింగికేగిన ఘంటసాల విజయ్‌కుమార్

-పలువురు సంతాపం

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో

కచేరీలలో పాటలను పాడుతూ ఘంటసాల విజయ్‌కుమార్‌గా ప్రాచుర్యం పొందిన విజయ్‌కుమార్ నేడు(బుధవారం) శివైక్యం చెందారు. ఈయన మాయని మమత చిత్రంలోని రానిక నీ కోసం అనే పాటను మనస్సు ఉంచి, లీనమై పాటలను ఆలపించే వారని, ఆ పాట పాడిన తర్వాతనే ఏ పాటను కూడా పాడేవారు కాదని, ఆ పాట పాడాలని ఆయనను ఉత్సాహ పరిచేవారని పలువురు పేర్కొంటున్నారు. అందుకనే ఆయనను ఘంటసాల విజయ్‌కుమార్‌గా పిలుస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువరు సంతాపం వ్యక్తం చేస్తూ, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

శింగనమల ఎస్ఐని ఎస్‌బికి అటాచ్

శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త

శింగనమల మండలం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దిలీప్‌కుమార్‌ను బుధవారం జిల్లా ఎస్పీ పకీరప్ప కాగినెల్లి అనంతపురం స్పెషల్ బ్రాంచ్‌కు అటాచ్ చేశారు. అందులో పనిచేస్తున్నటువంటి డి.శ్రీనివాసులును శింగనమల ఎస్ఐగా నియమించారు.

పైథాన్ లో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థిని

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల స్వ.ప్ర(ఆర్ట్స్ కళాశాల) అనంతపురంలో ఎంపిసిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి కె.కుసుమంత్‌కు నెహ్రూ యువశక్తి ఎడ్యుకేషనల్ సొసైటీలో ఇంటర్న్ షిప్‌లో భాగంగా పైథాన్ కోర్సులో 98 శాతం మార్కులు సాధించినందుకు ఆంగ్ల, తెలుగు విభాగాలు, ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

అజ్ఞానుల సరసన మరో అజ్ఞాని..!

మొదటి పేజీ తరువాయి...

విషయ పరిజ్ఞానం లేదనడానికి తార్కాణమని ఆయన పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి అభివృద్ధిని కాంక్షించి యాడికి బస్టాండులో 200 మందివి పైగా బంకులు ఎత్తేసినట్లే తాము కూడా రాయలచెరువు బస్టాండులో మహిళా ప్రయాణికులు పడుతున్నట్లు ఇబ్బందులను గుర్తించి మరుగుదొడ్డికి అడ్డంగా ఉన్న బంకులను పక్కన ఏర్పాటు చేసేలా చూడమని సలహా ఇచ్చామే తప్ప వేరే ఉద్దేశం తమకు లేదని ఆయన అన్నారు. ఆ ఇద్దరు బంకుల యజమానుల్లో ఒకరికి ఎలాంటి సాయం చేశామో గ్రామస్థులందరికీ తెలిసిన విషయమేనని, జేసీలా ముసలి కన్నీరు కార్చే నైజం తనది కాదని ఆయన తెలిపారు. ఆయనే వందలాది బంకులు ఎత్తేస్తే అభివృద్ధి, తాము చేస్తే కక్షసాధింపు అనడం ఆయనకు మెదడు దొబ్బిందనడానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధిని కాంక్షించడంలో కాని, పదిమంది మేలు కోరడంలో కాని పోడీపడే సత్తా ఉంటే ముందుకు రావచ్చని జేసీకి సవాలు విసిరారు.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

O.S.No.502 OF 2015

BETWEEN:
Bank of India, Banjara Hills Branch ...Plaintiff
AND
M/s. Shiva Wines and others ...Defendants
To
1. M/s. Shiva Wines, R/o. D. No. 2-132, Ragulapadu (V&P) Vajrakarur Mandal, Ananthapur Dist. 515832.Rep by its proprietor P. Sreedhar Reddy S/o. Rajashekar Reddy (D-1)
2. P. Sreedhar Reddy S/o. Rajashekar Reddy, Aged 39 yrs, Occ: business, Proprietor of M/s. Shiva Wines, R/o. D. No. 2-132, Ragulapadu (V&P) Vajrakarur Mandal, Ananthapur Dist. 515832. (D-2)
3. B. Ramachandra Reddy S/o. Chinna Jambi Reddy, Aged 54 yrs, Occ: business, R/o. D. No. 1-20, Takkallapalli Village and post, Putlur Mandal, Ananthapur Dist. (D-4)
4. M. Mahalakshmi W/o. M. Suresh, Aged 30 yrs, Occ: business, R/o. H.No.1-95, main road, Kothacheruvu, Ananthapr District (D-6)

Please take notice that the Plaintiff herein has filed the above suit for Recovery of money against you before the court of the Hon'ble2ndSenior Civil Judge, City Civil Court at Hyderabad, summons sent to return un-served, Hence the Hon'ble Court ordered summons by way of publication. The matter is posted for your appearance on 31.01.2023. Therefore, you are hereby directed to appear before the said court on 31.01.2023 either in person or through an advocate at 10:30 A.M or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
SRI C SAI KRISHNA
T RANADHIR SINGH, K SRINIVASA RAO
Advocates
Office :12-11-932, Boudhanagar, Warasiguda, Secunderabad-61, 9490411144, 9849042298

అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపిన పోలీసు అధికారులు

చేసిన మంచి పని గురించి గ్రామాల్లో చెప్పండి

- వాలంటీర్లకు సూచించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట ,నూతన పెన్షన్ అందచేస్తున్న ఎమ్మెల్యే

అమడగూరు, జనవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో బుధవారం ఏర్పాటు చేసిన కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో చేసిన పనులు, సంక్షేమ పథకాల గురించి వాలంటీర్లు గ్రామాల్లో వివరించాలన్నారు. ప్రభుత్వానికి వాలంటీర్లు మూలస్తంభాల్లాంటి వారని గుర్తించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. మండల వ్యాప్తంగా 190 మందికి కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని నిరుపేదలకు జగనన్న గృహ మంజూరులో 1271 మంజూరయ్యాయని ప్రతి ఒక్కరికి త్వరలోనే సిమెంట్ బస్తాలు బిల్లులు అందిస్తామన్నారు. ఈ నెల నుండి పెన్షన్ 2750 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. వచ్చే సంవత్సరం నుండి 3 వేల రూపాయలు అందించడం ముఖ్యమంత్రి ప్రథమ లక్ష్యమన్నారు. మాట తప్పడం మడమ తిప్పడం అనే సిద్ధాంతంపై ఆ రోజు పాదయాత్రలో మన నాయకులు ఇచ్చిన మాట ప్రకారమే పెన్షన్లు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా వుండాలని వైసిపి ప్రభుత్వపాలనలో వర్గపోరుకు చోటు వుండదని నాలుగు దారులు వున్నా అవన్నీ అధిష్టానం సూచనల మేరకు ఒకే చోటికి చేరుకుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవితశంకర్‌రెడ్డి, తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపిడిఒ సనీమా, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, మాజీ కన్వీనర్ శేషురెడ్డి, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సరస్వతమ్మ, శంకర, రంగారెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, శ్రీరాములు, సూర్యరెడ్డి, ఎఎస్ఐ మద్దిలేటి, మండలంలోని సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాజెక్టులకు భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయండి

- జిల్లాసంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 04, ప్రభాతవార్త ప్రతినిధి:

వివిధ ప్రభత్వప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. బుధవరాం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోచేపట్టబోయే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, 716జి, 342, 44 జాతీయ రహదారులు, ఏపిఐఐసి వివిధ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌తోకలసి సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆర్‌డిఓలు, తహశీల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ఒక ప్రాంతానికి ఒక ప్రభుత్వ ప్రాజెక్టు మంజూరు చేశారంటే ఆ ప్రాంతానికి ఆ ప్రాజెక్టు ఎంత అవసరమో గుర్తించాలన్నారు. భూసేకరణ ప్రక్రియ ఆలస్యం చేయడం వల్ల ఆ ప్రాజెక్టు కూడా ఆలస్యం అవుతుందని, కావున ఆయా మండలాల తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి, పూర్తి శ్రద్ధతో భూసేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సకాలంలో భూసేకరణ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పే నాయక్, రాఘవేంద్ర, తహశీల్దార్లు, నేషనల్ హైవేస్, ఎపిఐఐసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవోలతో ప్రజాస్వామ్యానికి తూట్లు

అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న తెలుగుదేం శ్రేణులు

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

పెనుకొండ, జనవరి 4 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వస్తున్న ప్రజాదరణను ఓర్చుకోలేక జగన్‌రెడ్డి ప్రభుత్వం సభలు, సమావేశాలు, రెడ్‌షోలను నియంత్రిస్తూ చీకటి జీవోలు తెచ్చి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బి.కె.పార్థసారథి జగన్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బుధవారం పెనుకొండ పట్టణంలో అంబేద్కర్ కూడలిలో జిఓ నెం.01 కాపీలతో నిరసన, రాస్తారోకో చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్ధరాత్రి విడుదల చేసిన జిఓ నెంబర్.01తో ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకుల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ప్రభుత్వ పోలీసు భద్రతా వలయాల మధ్య కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను బలవంతంగా నియంత్రించడానికే రోడ్‌షోలు, బహిరంగ సభలపై నిషేధాన్ని విధిస్తున్నారన్నారు. తేదేపా జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్‌బాబు పాదయాత్ర ప్రారంభం కాబోతున్న తరుణంలో ఇలాంటి చీకటి జీఓలతో కట్టడి చేయలేదన్నారు. ఇలాంటి జీవోల వల్ల జగన్‌రెడ్డి ప్రభుత్వం మరింతగా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. నాటి ప్రతిపక్ష నేతగా జగన్‌రెడ్డి పాదయాత్ర వేల కిలోమీటర్లు రోడ్లపై నడిచిన వ్యక్తి ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీ సభలను, యాత్రలను అడ్డుకోవడం దుర్మార్గమైన ఆలోచన అన్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా రాజకీయ కార్యకలాపాలు సాగించుకునే హక్కును ప్రతిపక్షాలకు లేకుండా చేయాలనుకోవడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ఇలాంటి దుర్మార్గమైన జీవోల ద్వారా ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న జగన్‌రెడ్డి దుష్ట పాలనను అంతం చేయడానికి రాష్ట్రప్రజలు, ప్రజాస్వామ్య వాదులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు రంగయ్య, జిల్లా టిడిపి అధికార ప్రతినిదులు రొద్దం నరసింహులు, రఘువీరా చౌదరి, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, మండల కన్వీనర్ సిద్దయ్య, పట్టణ అధ్యక్షులు రవిశంకర్, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి హుజూర్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు అంద్రూస్, జిల్లా బిసి సెల్ ప్రదాన కార్దయర్శి గిరిధర్‌గౌడ్, జిల్లా టిడిపి ట్రేడ్ ప్రధాన కార్యదర్శి షౌకత్, ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు పెద్దన్న, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈసి హరీష్, అధికార ప్రతినిధి జావిద్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామలింగ, సర్పంచి నరసింహమూర్తి, పవన్‌కుమార్, మురళీకృష్ణ, మైనార్టీ ఉపాధ్యక్షులు వాజిద్, మాజీ ఉప సర్పంచు నాగరాజు, ఆదిశేషు, నాగప్ప, సయ్యద్, భాస్కర్‌రెడ్డి, రుద్రప్రసాద్, చంద్రశేఖర్, రమేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడురైతుల కోసం జరిగే మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయండి

- రైతులకు అండగా అఖిల పక్ష రైతు సంఘాలు
- రైతుల పేరు పెట్టుకుని రైతుల నడ్డి విరుస్తున్న వైఎస్ఆర్‌సిపి
- రైతన్నలంటే ఎందుకు అంత చిన్న చూపు
- మూడు జిల్లాలకు 2,800 కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి
- టిడిపి నేత పిజెఆర్

మాట్లాడుతున్న టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో

కర్నూలు ధర్నా చౌక్‌లో రైతన్నల కోసం నిర్వహించే మహాధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదంచేయాలని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీస్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. ఆయన విలేర్ల సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్నం పెట్టేరైతులు తన ఇంటిలో రైతన్న అన్నం కూడా తినే పరిస్థితిలో లేరని వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కల్తీ విత్తనాలు పొలాల్లో వేయడం వల్ల రైతన్నలు ఎక్కువగా నష్టపోయారు అన్నారు. కల్తీ విత్తనాలు సరఫరా అవుతుంటే ప్రభుత్వం ఎ ందుకు పట్టించుకోలేదన్నారు. కల్తీ విత్తనాల్లో కోట్లు కుమ్ముకుంటుంది ప్రభుత్వమన్నారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. 7 లక్షల ఎకరాల రైతులు ఎకరానికి 40వేలకుపైగా నష్టం వాటిల్లిందని రైతన్నలు వాపోతున్నారు. 7 లక్షల ఎకరాలు 40వేల చొప్పున 2800 కోట్లు ఇచ్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రైవేట్‌కంపెనీల ద్వారా కాకుండా ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలను రైతులకు సభాంలో అందించాలన్నారు. రైతన్నల పార్టీ వైసీపీ ప్రభుత్వం అని ఆర్బాటాలు చేసుకోవడం తప్ప రైతన్నలను ఆదుకోవడంలో లేదని మండి పడ్డారు. రైతు పొలాలలో కరెంటు మీటర్లు బిగించడం ఎంత వరకు న్యాయమన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని అఖిల పక్షం కర్నూలు జిల్లా ధర్నా చౌక్‌లో నిర్వహించే మహాధర్నాలో అనంతపురం జిల్లా కర్నూలు జిల్లా నంద్యాల జిల్లా రైతులు పాల్గొనాలని కోరారు. రైతన్నల కోసం ప్రతి ఒక్కరూ ఒక్క అడుగు ముందుకు వెయ్యండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, రాయలసీమ తెలుగు రైతు కార్యదర్శి, తెలుగు రైతు రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్, సిపిఎం మధు, మాజీ రాజ్యసభసభ్యుడు, ప్రభాకర్‌రెడ్డి, రైతు ప్రధాన కార్యదరి ్శ సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామక ృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్లు పంపిణీ, కాల్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

కాల్‌సెంటర్‌లో లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, జనవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశపు భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమంతో పాటు పార్టీ కార్యాలయంలో కాల్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొని రిబ్బన్ కత్తిరించి లాంచనంగా ప్రారంభించారు. కాల్ సెంటర్ ప్రారంభించి మొదటగా ఎమ్మెల్యే లబ్దిదారులతో స్వయంగా మాట్లాడారు. పథకాలు అందుతున్నాయా లేదా ఇంకా ఏమైనా సమస్యలు వుంటే చెప్పాలన్నారు. నూతన పెన్షన్ పంపిణీ కార్య క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యాడికి మండల వ్యాప్తంగా దాదాపు 250 నూతన పెన్షన్లు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా 2500 రూపాయలు వున్న పెన్షన్‌ను 2750 రూపాయలకు పెంచడం హర ్షనీయమన్నారు. ఒక యాడికి మండలంలో ఇక నుండి ప్రతి నెలా 2,16,83,500 రూపాయలను 7734 మందికి పెన్షన్ రూపాన లబ్దిదారులకు అందచేయడం జరుగుతుందన్నారు. నూతన పెన్షన్ దారులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి అభినందనలు

నూతన పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బాలా రమేష్‌బాబు, ఎంపిపి బొంబాయి ఉమాదేవి, తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎఒ నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ ఎర్రిస్వామి, ఎంపిపి హసీనాబేగం, సర్పంచు పండు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, గుంత తిరుపతి, ఎంపిటిసిలు అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, కోటి వెంకటరాముడు, వైకాపా నాయకులు రషీద్, తలారి నాగేష్, రంగా మహేంద్ర, తిప్పారెడ్డిపల్లి రామానుజన్‌రెడ్డి, చందన వెంకటరామిరెడ్డి, వార్డు మెంబర్లు బాలపెద్దయ్య, మేకల రామచంద్ర, శ్రీధర్, పరమేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

అందమైన అపద్దాలతో ప్రజలను మోసగిస్తున్న ఎంఎల్ఎ కేతిరెడ్డి

- ఎంఎల్ఎ బెదరింపులను తట్టుకునేందుకు నక్సలైటుగా మారతాం - ఆయుదాల అనుమతి కోసం డిజిపికి ఉత్తరం రాస్తాం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్, జనవరి 4 ప్రభాత వార్త : నిజాలను దాబిపెట్టి, న్యాయా న్ని నీరుగార్చి అంద మైన అపద్దాలతో ఎంఎల్ఎ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణపై ఎంఎల్ఎ చేసిన ఆరోపణలకు వారు ఘాటుగా బుధవా రం కౌంటర్ ఇచ్చారు. తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ ఎంఎల్ఎఅవినీతి అక్రమాలపై గోనుగుంట్ల సూర్యనారాయణ సందిస్తున్న వరుస ఎపిసోడ్లకు మానసిక వత్తిడికి గురైన ఎంఎల్ఎ కేతిరెడ్డి వీధిరౌడీలాగా మారి ప్రశ్నించిన వారినిబెదరిస్తున్నారని వాపోయారు. కనపడితే కొడతాం...దాడులు చేస్తాం...చంపుతాం అంటూబెదరించడాన్ని గమనిస్తే ఇక్కడ ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో ఉందో పోలీసులు, ప్రభుత్వఅధికారులు చెప్పాలన్నారు. కేతిరెడ్డి బెదరింపులకు తాను బెదరనని, ఆత్మరక్షణకోసం తాను నక్సలైట్‌గా మారేం దుకు కూడా సిద్ధమన్నారు. ఆయుధాలకు అనుమతి కోరుతూ డిజిపికిఉత్తరం రాయనున్నట్లు ఆయన తెలిపారు. తనకు రాజకీయం అవసరంలేదని, తప్పని పరిస్థితుల్లో రావాల్సివచ్చిందని చెప్పుకుంటున్న ఎంఎల్ఎ ఆ పరిస్థితి ఏమిటో చెప్పాలనిఆయన డిమాండ్ చేశారు. 2014లో ఓడిపోయినకేతిరెడ్డి పారిపోతే ఆ కార్యకర్తలను ఆదుకున్నది గోనుగుంట్ల కాదా అంటూ గుర్తుచేశారు. 2019లో ఓడిన గోనుగుంట్ల సూర్యనారాయణ అప్పటినుండి ధర్మవ రంప్రజలలో ఉంటూ ఆర్థికంగా ఆదుకుంటున్న విషయం ప్రజలకు తెలిసిం దేనన్నారు. ఎంఎల్ఎ అవినీతి, అక్రమాలపై తాము పలు పిర్యాదులు చేసిన ప్పటికీ విచారణకు అధికారులు ముందుకు రావడంలేదని, ఎంఎల్ఎ వారిని భయపెట్టినట్లు తెలియవచ్చిందన్నారు. ధర్మవరం చెరువుశివారులో ఎంఎల్ఎ నిర్మించుకున్న విలాసవంతమైన భవనం అక్రమంగా నిర్మించిందేనని ఆర్‌టిఎ రికార్డులను బట్టి తెలుస్తోందన్నారు. గొట్లూరు చంద్ర మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్‌టిఆర్ సర్కిల్‌లో జరిగిన సమావేశంలో అసభ్యపదజాలంతో ప్రతిపక్షం వారిని తిట్టిరెచ్చగొట్టింది ఎవరోచెప్పాలని ప్రశ్నించారు. గోనుగుంట్ల రాజకీయ ప్రస్థానం విద్యార్థిదశనుండే ప్రారంభం అయ్యిందని, ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కాలేజి చైర్మన్‌గాఎన్నికైనట్లు తెలిపారు. 2009లో స్వతంత్రఅభ్యర్థిగా పోటీ చేసినగోనుగుంట్లకు 40వేల పైచిలుకు ఓట్లు వచ్చాయని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తే కేతిరెడ్డికి 4వేల ఓట్లుకూడా వచ్చేపరిస్థితిలేదని ఎద్దేవాచేశారు. కేతిరెడ్డి చేసే దాడులకుతాము సిద్ధంగా ఉన్నామని ఆయన అవినీతి అక్రమాలను ప్రశ్నించడంలో తగ్గేదేలేద న్నారు. అరవిందరెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఎ ఆగడాలను ఎత్తిచూపారు. సమావేశంలోపెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే మన ముఖ్యమంత్రి లక్ష్యం

- ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి

పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తలుపుల, జనవరి 04, ప్రభాతవార్త:

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే పి,వి.సిదా ్దరెడ్డి తెలిపారు.మండలంలో నూతనంగా మంజూరైన 285కి పెన్షన్‌లను స్థానిక వెలుగు కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారులకు రూ.2750 చొప్పున నగదును అందచేశారు.అ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఎల్లో మీడియా చేస్తున్న ఆరోపణలను నమ్మరాదన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇచ్చిన మాట ప్రకారం దశల వారిగా పెంచారన్నారు.మండల వ్యాప్తంగా 7000 మందికి దాదాపు 2 కోట్ల రుపాయల నగదును లబ్దిదారులకు అందచేస్తున్నామన్నారు.మధ్యలో ఎవరి ఆటంకాలు లేకుండా నేరుగా వాలంటీర్ల ద్వారా ఒకటవలేదీనే అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.మన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తరువాత కులం,మతం,వర్గం చూడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.మనందరి కోసం కష్టపడుతున్న మన జగన్‌మోహన్‌రెడ్డికి మీ అందరి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రఫినాయక్,కులశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సర్పంచులు వెంకటనారాయణ,శ్రీరామిరెడ్డి,మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి, షయాజ్‌అహమ్మద్, నరసింహారెడ్డి,శివారెడ్డిలు.టోపీ రమణ,దివాన్‌వలి, దేవేంద్ర,గోపాల్‌రెడ్డి, మౌళా,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ కృషితో రాష్ట్రం అభివృద్ధి

-ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి

పించన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అమరాపురం, జనవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో నూతనంగా మంజూరు అయిన 252 పించన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఇందులో ఎంపిడిఒ మునిస్వామి, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, రాష్ట్ర కుంచిటి కార్పొరేషన్ చైర్ పర్సన్ డా. నళిని, ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, రంజీత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి 8,619 పింఛన్లలకు గాను, రూ. 2 కోట్ల 36 లక్షల నగదు వచ్చినట్లు దీన్ని ప్రతి లబ్దిదారులకు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్ దా ్వారానే సాధ్యమన్నారు. అన్ని రంగాలతోపాటు వ్యవసాయ రంగం, విద్య, వైద్య రంగాలకు కూడా ప్రత్యేక ప్రధాన్యత ముఖ్యమంత్రి జగన్ కల్పిస్తున్నారని. దీని ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమం నందు స్థానిక ఎంపిటిసిలు కెంచెప్ప,సర్పంచ్ జితేంద్ర, ఈరన్న, సదానందగౌడ్, నరసింహమూర్తి, తిప్పేపస్వామి, నాయకులు ప్రసాద్, జెకె. మూర్తి, డీలరు శివకుమార్, మంజునాథ్, పిఏసిఎస్ అధ్యక్షులు చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



గజ మాలతో ఎమ్మెల్యే ను స్వాగతం పలుకుతున్న దృశ్యం

రొద్దం, జనవరి 4 ప్రభాతవార్త

రొద్దం మండల పరిధిలోని శేషాపురం, బూదిపల్లి ఎస్సీ , బిసి కాలనీ తదితర గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ నారాయణ హాజరు కాగా గ్రామస్తులు వైసీపీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించానికి కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో నూతనంగా మంజూరు అయిన 263 మంది పింఛన్ దారులకు కానును ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఎంపిడిఒ, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ కానుక అందిస్తున్న ఎమ్మెల్యే

నగరంలోని సమస్యలు పట్టవా..

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

నగరంలోని సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని మాజీ శాసనసభ్యులు వైకుంఠంపభాకర్‌చౌదరి పేర్కొన్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్ రజక నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఈ వైసీపీ ప్రభుత్వం లో మాకు ఇదేం ఖర్మ, అంటూ ప్రజలు తమ సమస్యలు వివరించారు. మొన్న వచ్చిన వరదలకు రజక నగర్ పూర్తిగా మునిగిపోయిందని, ప్రభుత్వం ఆదుకోలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సైడ్ వాల్‌నిర్మించి వరద నీరు రాకుండా కాపాడాలని కోరారు. కొందరు స్థానికులు ఈ బ్రిడ్జి మీరే నిర్మించా రు సార్ ఓటు మీకే వేస్తామని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తామని ఓటేసిన పాపానికి అనుభవిస్తున్నామని రజక నగర ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడు తూ.. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో చిన్నపాటి అభివృద్ధి అయినా జరిగిందా అన్నారు. జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద యం అందించాలని కేంద్ర ప్రభుత్వ నిధులు 120 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనాలు నిర్మించినా కూడా, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పరికరాలు, డాక్టర్లను నియమించుకోలేదని అసమర్థ ప్రభుత్వమని పేర్కొన్నారు. తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు 13500 రేషన్‌కార్డులు, 8000 పెన్షన్లు, అర్బన్ హౌసింగ్ స్కీం కింద 6వేల కట్టించాలని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రేషణ్ కార్డులు ఒకవైపు పెన్షన్లు ఒకవైపు తొలగిస్తూపేదలకు ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, రాష్ట్ర కార్దయర్శిలు ఆదినారాయణ, దేవళ్ల మురళీ, నగరాధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరూజు, అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, మైనార్టీ అధ్యక్షులు సాలార్‌బాషా, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట నారాయణ, నగర కార్యదర్శి ముక్తియార్, టిఎన్‌టియుసి నాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.